తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
15 జూలై 2026
పేజీలు : 8
Follow :

# పెద్దపల్లిలో ఏసీబీ దాడులు..

## లంచం కేసులో మున్సిపల్ ఏఈ సతీష్ పట్టివేత

**పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏఈ సతీష్ ఏసీబీ వలలో..**

**రూ.2 లక్షల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత**



పెద్దపల్లి, జూలై 14 (జనంసాక్షి): పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మరో అవినీతి అధికారి ఏసీబీ వలలో చిక్కాడు. మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)గా విధులు నిర్వహిస్తున్న సతీష్, మున్సిపల్ పరిధిలో చేపట్టిన పనుల బిల్లులు విడుదల చేసేందుకు కాంట్రాక్టర్ శ్రీనివాస్‌ను రూ.4 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. అనంతరం రూ.2 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని, ఆ మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.దీంతో అధికారులు సతీష్ నివాసంలో సోదాలు నిర్వహించగా, సుమారు రూ.32 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ప్రాథమిక సమాచారం. ఈ దాడులను కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సీఐల బృందం నిర్వహించినట్లు తెలిసింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు వెల్లడించాల్సి ఉంది.

# బండారి మారుతిపై జారీ చేసిన పీడీ ఉత్తర్వులకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం

## రామగుండం పోలీస్ కమిషనర్




గోదావరిఖని, జనంసాక్షి : ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లై ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్?1980 ప్రకారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బండారి మారుతిపై జారీ చేసిన నిరోధాత్మక నిర్బంధ (పీడీ) ఉత్తర్వులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ మేరకు సాధారణ పరిపాలన (ప్రత్యేక శాంతిభద్రతలు) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.1013, తేదీ: 13-07-2026 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.రామగుండం పోలీస్ కమిషనర్ 06-07-2026న జారీ చేసిన పీడీ ఉత్తర్వులను చట్టబద్ధంగా పరిశీలించిన అనంతరం ప్రభుత్వం వాటికి అధికారికంగా ఆమోదం తెలిపింది. దీంతో బండారి మారుతిపై అమలులో ఉన్న నిరోధాత్మక నిర్బంధ ఉత్తర్వులు కొనసాగనున్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు,పేద ప్రజలకు చేరేలా చూడడం,ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడం, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడడం పోలీస్ శాఖ బాధ్యత అని అన్నారు.ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ వనరులను అక్రమంగా మళ్లించడం, నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెటింగ్ చేయడం, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడం, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలనైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అక్రమ కార్యకలాపాల్లో ప్రమేయం ఉన్న వారందరినీ గుర్తించి, చట్ట పరిధిలో అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ చట్టాన్ని కూడా అమలు చేస్తామని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాల అక్రమాలపై కఠిన చర్యల్లో భాగంగా ఇప్పటికే పీడీ చట్టాన్ని అమలు చేశామని పేర్కొన్నారు.ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా వ్యవహరించి పేద ప్రజల హక్కులకు భంగం కలిగించే, ప్రజల సంక్షేమాన్ని దెబ్బతీసే,ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే,అక్రమ లాభాల కోసం చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలు, వ్యాపారులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# విద్యార్థులు సైన్స్‌పై పరిశోధనా దృక్పథం పెంపొందించుకోవాలి

## కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**విద్యార్థులు సైన్స్‌పై అవగాహనతో పాటు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి**

**కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి ప్రతినిధి జూలై 14 (జనం సాక్షి) గ్రామ అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన మంగళవారం రామారెడ్డి మండలంలోని ఉప్పల్‌వాయి గ్రామంలో పర్యటించిన కలెక్టర్, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు: గ్రామానికి మంజూరైన 25 ఇందిరమ్మ ఇండ్లలో 10 ఇళ్ల నిర్మాణం పూర్తై లబ్ధిదారులు గృహప్రవేశం చేశారు. మిగిలిన 15 ఇళ్లు రూఫ్ లెవెల్‌లో ఉన్నాయని అధికారులు వివరించారు. నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.? వాఖీ ప్రక్రియ: సుమారు 80% పని పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేస్తామని మండల తహసీల్దార్ ఉమామలత తెలిపారు.పాఠశాల తనిఖీ - శాస్త్రీయ దృక్పథం ప్రోత్సాహం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన బోధనపై ఉపాధ్యాయులను అభినందించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్: పాఠశాలలో ఏర్పాటు చేసిన ల్యాబ్ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు.

**పక్షుల పరిశీలన:** పాఠశాల పరిసరాలకు వచ్చే పక్షుల రాకపోకలు, వాటి ప్రవర్తన, సంఖ్య, జీవన విధానంపై విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో 20 రోజులపాటు పరిశీలన నిర్వహించి నివేదిక సిద్ధం చేయాలని సూచించారు.

ఇలాంటి పరిశోధనాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం, పరిశీలనా నైపుణ్యం పెంపొందుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని 41 అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఉన్న పాఠశాలలన్నీ ఈ కార్యక్రమాన్ని ఒక సవాల్‌గా స్వీకరించి అమలు చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, పీడీ హౌసింగ్ విజయ్‌పాల్ రెడ్డి, మండల తహసీల్దార్ ఉమామలత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# పర్యావరణానికి రక్షణ ఏది..

## ○ఇష్టం వచ్చినట్టు చెట్లు నరికి వేత..

## ○అధికారుల కనుసైగలోనే చెట్లు నరికి వేస్తున్నారు అని ప్రజలు ఆరోపణలు..?



గంభీరావుపేట జూలై 14(జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఇష్టానుసారంగా కొందరు చెట్లను నరికి వేయడం జరుగుతుంది. వర్షం కురవడానికి ప్రధానాధారమైన అటవి సంపద కలప వ్యాపారుల దాహానికి రోజురోజుకు కనుమరుగు అవుతోంది. ఎక్కడ పచ్చని చెట్లు కనిపించినా అక్కడ గబ్బిలంలా వాలి పోయి సంబంధిత రైతులకు ఎంతో కొంత ముట్ట జెప్పి పెద్ద పెద్ద చెట్లను సైతం నరికి కట్టెల మిషన్లకు తరలించి అక్కడి నుండి గంభీరావుపేట మండలం నుంచి ఇతర మండలాలకు తరలిస్తున్నారు. ఎటువంటి అనుమతి పత్రంలు లేకుండా 5 నుంచి 6 లోడ్లు పంపిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అలాగే కట్టెల మిషన్లు జనవాసాల మధ్యలో ఉండటంతో విపరీతమైన శబ్దంతో పాటు పొట్టు కూడా సమీపంలోని ఇంట్లోకి రావడంతో పెద్దవారితో పాటు చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని ఇదే విషయమై గతంలో అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అంటున్నారు.

పర్యావరణ సమతుల్యత, జీవవైవిధ్యం దెబ్బతింటుంది. వాల్టా చట్టం ప్రకారం.. అడవులతో పాటు రైతు పంట పొలాల్లో కూడా చట్టవిరుద్ధంగా చెట్లను నరకకూడదు. కేవలం అటవీశాఖ అనుమతితో అదవి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఎండిపోయిన, బలహీనమైన, తెగుళ్ల సోకిన లేదా అగ్నిప్రమాదాలకు కారణమయ్యే చిన్న చెట్లను మాత్రమే నరకాలి. పర్యావరణ సమతుల్యత కోసం పెద్ద చెట్లను, ఆరోగ్యకరమైన చెట్లను సజీవంగా ఉన్న, అరుదైన మరియు పర్యావరణానికి మేలు చేసే వృక్షాలను నరకడం పూర్తిగా నిషేధం. ఇదే విషయంపై గత సంవత్సరం దిశ పత్రికలో కథనం వచ్చిన కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.కలప వ్యాపారులు మాత్రం ఎప్పటిలాగే అనుమతులు లేకుండానే విలువైన వేమలి, వేప,మామిడి వంటి విలువైన చెట్లను కూడా చెట్లను నరికి వేస్తుండటంతో జీవవైవిధ్యం దెబ్బ తినడంతో పాటు వన్యప్రాణులు తమ కోల్పోవడంతో జనావాసాల్లోకి వస్తున్నాయి.

# నియోజకవర్గ టాపర్ కు స్కాలర్షిప్ అందజేత

**పిట్లం జూలై 14 (జనంసాక్షి):**

పిట్లం మండలంలోని చిన్న కొడప్గల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని రమ్యశ్రీ గత విద్య సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో 571 మార్కులు సాధించి నియోజకవర్గ టాపర్గా నిలిచింది. మంగళవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మిషన్ పదవ తరగతి చదువుకో తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఒక్క లక్ష రూపాయల స్కాలర్షిప్ ను అందజేశారు. సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ... గ్రామానికి చెందిన రమ్యశ్రీ నియోజకవర్గ టాపర్ గా నిలవడం గర్వకారణంగా ఉందని, భవిష్యత్తులో ఇదేవిధంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ఆర్థిక సహాయంతో విద్యార్థుల చదువుకు ప్రోత్సహిస్తున్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పిట్లం బ్రాంచ్ మేనేజర్ రాజు మాట్లాడుతూ... విద్యార్థిని రమ్యశ్రీ పాఠశాలలోని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల అభ్యున్నతికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చదువుకో తెలంగాణ కార్యక్రమంతో ఆర్థిక సహాయం అందజేస్తూ ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ లు, సిబ్బంది, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కృష్ణ, గ్రామస్తులు వెంకట్ రెడ్డి, గంగారెడ్డి, షేర్ అలీ, బొంతలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.






## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పనులను సెప్టెంబర్లోగా పూర్తి చేయాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష

### - డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనుల్లో వేగం పెంచాలి

**పెద్దపల్లి,జూలై 14(జనంసాక్షి) :**

జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో డీఎంఎఫ్టీ (డి ఎం ఎఫ్ టి), సీఎస్ఆర్ (సి ఎస్ ఆర్) నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న లిఅభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ప్రొజెక్టర్ ద్వారా పనుల పురోగతిని పరిశీలించి,సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కలెక్టరేట్ నుంచి డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధులతో మంజూరైన గ్రామీణ అభివృద్ధి పనులన్నింటినీ ఈ ఏడాది సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు, ఇతర ప్రభుత్వ భవనాలు,మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడైనా క్రిటికల్ గ్యాప్స్ ఉన్నట్లయితే వెంటనే గుర్తించి సంబంధిత ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.అంగన్వాడీ భవనాల మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని,చిన్నారులకు సురక్షితమైన, మెరుగైన వాతావరణం కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పనుల పురోగతిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ శంకరయ్య,సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కూరగాయల పంటలతో రైతులకు అధిక లాభాలు

### - మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము

**పెద్దపల్లి,జూలై 14(జనంసాక్షి) :**

పెద్దపల్లి మండలం లోని బందంపల్లి, ఆపన్నపేట శివార్లలోని కూరాగయ తోటలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము పరిశీలించారు.ముక్యంగా రైతులు పంట మార్పిడి చేపట్టాలని వరి,పత్తి,మొక్కజొన్న పంటలకి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లు,పామాయిల్ తోటల సాగు చేపట్టాలని ఉద్యాన విస్తరణ అధికారి బి. రాము అన్నారు.ఈ మేరకు పంట మార్పిడి విధానం ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.పంట మార్పిడి తో రైతులకు ఆదాయ మార్గాలు ఏర్పడతాయాని,మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.బోర్ల కింద బావులా కింద డ్రిప్ తో ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు, పామాయిల్ తోటలు సాగు చేయాలన్నారు.కూరగాయల నారు టమాట,మిర్చి,వంకాయ 100% సబ్సిడీతో ఉందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూరగాయల సాగులో మేలైన మల్చింగ్ పద్ధతిలో సాగు చేయాలన్నారు.పొలం శ్రీనివాస్, దామోదరి శ్రీనివాస్,సంపత్,రైతులు,కూరగాయల రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## అత్యవసర సేవల వాహనాల తనిఖీ నిర్వహించిన ప్లిట్ హెడ్

**ఆర్మూర్, జూలై 14 (జనంసాక్షి):**

ప్రభుత్వ అత్యవసర సేవల వాహనాల పనితీరును,వాటి నాణ్యతను పరిశీలించడానికి ఉన్నతాధికారులు అకస్మిక తనిఖీలు చేపట్టారు.స్టేట్ ఫ్లీట్ హెడ్ ఆఫీసర్ సూర్య నారాయణ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ (పీఎం ) జనార్దన్ ఏమర్జెన్సీ మేనేజ్మెంట్ ఇంజనీర్ (ఈఎంఈ ) స్వరాజ్ డిచ్పల్లి జక్రాన్పల్లి,ఆర్మూర్ మండలాల్లో అత్యవసర అంబులెన్స్ వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీలోని వాహనాల ఫిట్నెస్, వాహనాల సాంకేతిక స్థితిని పరిశీలించారు. వాహనాల్లో రోగులకు పశువులకు అవసరమైన అత్యవసర మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, వైద్య పరికరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు.అత్యవసర సమయాల్లో సిబ్బంది స్పందించే తీరుపై మరియు రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.

## జగన్నాథ రథయాత్ర కరపత్రాలను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**ఆర్మూర్,జూలై 14(జనంసాక్షి):**

ఆర్మూర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే జగన్నాథ రథయాత్ర కరపత్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు మంగళవారం ఆవిష్కరించారు.ఈ రథయాత్ర పెర్కిట్ హనుమాన్ ఆలయం నుండి బాలాజీ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు పడాల్ భరత్,శ్రీకర్,శ్రీను, మణికంఠ,శివాజీ తదితరులు పాల్గొన్నారు.





## ఇన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ను వేగవంతం చేయాలి

### మండల రెవెన్యూ అధికారి జి. బాలయ్య

### గ్రామాల్లో పర్యటించి పనుల సమీక్ష

**ఇందల్వాయి, జూలై 14, ( జనం సాక్షి):**

ఇందల్వాయి మండల పరిధిలో ఇన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని మండల రెవెన్యూ అధికారి జి. బాలయ్య తెలిపారు. ఈ సందర్బంగా సంబంధిత అధికారులను, గ్రామ సర్పంచ్లను ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని గన్నారంతిర్మన్ పల్లి, గౌరారం, డొంకల్, కేకే తండా, ఇందల్వాయి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్లు, రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ ఆలస్యం కావడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, భూ రికార్డులను వంద శాతం పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేశారు.
?ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, గ్రామ సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఎన్ రోల్మెంట్ అధిక శాతం సాధించాలి..

**ఆర్మూర్, జూలై 14 (జనంసాక్షి):**

ఆర్మూర్ నియోజకవర్గంలో ప్రతి బిఎల్ఎ ఎస్ఐఆర్ ఎన్ రోల్మెంట్ అత్యధిక శాతం సాధించేలా కష్టపడి పని చేయాలని జిల్లా అధ్యక్షులు నాగేష్ రెడ్డి,జిల్లా నుడా చైర్మన్ కేశవ్ వేణు,రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తహర్ బీన్ హమ్దాన్, ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి హితవు పలికారు.ఆర్మూర్ పట్టణంలో పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో పివిఆర్ హాల్ లో బిఎల్ఏ ల సమన్వయ సమావేశంలో వారు మాట్లాడారు.29వేల ఓటర్ల ఎన్రోల్మెంట్ పెండింగ్ లో ఉన్నందున, సర్వర్ సమస్యలకు చెక్ పెట్టేలా రెండు మూడు రోజుల ముందస్తుగా పూర్తి చేయాలని కోరారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను అధిక శాతంలో ఆర్మూర్ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానానికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ గోనె లహరి రఘు,నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి,వెల్మల్ గోపి, నియోజక వర్గ మండలాల అధ్యకులు నాగరాజ్,దూడ వెంకటేష్,వినోద్,బాపు రావు,దయాకర్ రావు, కౌన్సిలర్లు,పట్టణ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# షన్‌ను వేగవంతం చేయాలి

**◆మండల రెవెన్యూ అధికారి జి. బాలయ్య**

**◆గ్రామాల్లో పర్యటించి పనుల సమీక్ష**

**ఇందల్వాయి, జూలై 14, ( జనంసాక్షి ):**
ఇందల్వాయి మండల పరిధిలో ఇన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని మండల రెవెన్యూ అధికారి జి. బాలయ్య తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను, గ్రామ సర్పంచ్‌లను ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని తిర్మన్ పల్లి, గౌరారం, డొంకల్, కేకే తండా, ఇందల్వాయి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌లు, రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.
?ఈ సందర్భంగా ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ ఆలస్యం కావడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, భూ రికార్డులను వంద శాతం పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేశారు.
?ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## SIR సమీక్షతో ఓటరు జాబితా ప్రక్రియను వేగవంతం చేయాలి: అడిషనల్ కలెక్టర్ గీరి

**కామారెడ్డి, ప్రతినిధిజూలై 14(జనం సాక్షి)**
జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సార్ సమీక్షా సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) గీరి ముఖ్య అతిథిగా హాజరై సార్ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ గీరి మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి మాట్లాడుతూ, పట్టణ పరిధిలో సార్ విజయవంతం చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం పూర్తి స్థాయిలో పనిచేస్తోందని తెలిపారు. ప్రజలు కూడా తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని ఆమె కోరారు.ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, డి.ఈ హన్మంతరావు, ఎ.ఈ వేణు ప్రసాద్, కౌన్సిలర్లు మహేష్, మోతీలాల్, బబ్లు, జావీద్, గంగాధర్, వాజీద్, అంజాద్ పాల్గొన్నారు.అలాగే నాయకులు ఇప్ప శ్రీనివాస్, లడ్డు, చిట్టీబాబు, భూపతి, రామ్మోహన్, సత్యం, ప్రసాద్, సిద్దిక్, యునుస్, మజీద్, సాయిలు, భాస్కర్, గణేష్, అశ్రర్‌తో పాటు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమావేశంలో సాఎఖీ కార్యక్రమం పురోగతి, ఎదురవుతున్న సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు.






## మొక్కలు నాటి సంరక్షించాలి

**సదాశివనగర్, జూలై 14 (జనంసాక్షి):**
సదాశివనగర్ మండలంలోని యాచారం గ్రామపంచాయతీ పరిధిలోని చింతల చెరువు వద్ద మంగళవారం వన మహోత్సవంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణ, పచ్చదన విస్తరణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసరావు, యాచారం సర్పంచ్ బానోతు గణేష్ నాయక్ పాల్గొని ఈత మొక్కలు నాటారు. ప్రజలకు పచ్చదనం ప్రాముఖ్యత గురించిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. వన మహోత్సవం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి గ్రామస్థుడు తన వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్, ఉప సర్పంచ్ పరశురాం, మాజీ ఎంపీటీసీ మంగీయా నాయక్, మాజీ సర్పంచ్ సాయిలు, హెడ్ కానిస్టేబుల్ జాన్, కానిస్టేబుళ్లు దినేష్, వందన, శరత్ రాజు, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ దేవి సింగ్, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు తక్షణ న్యాయం అందించడమే ప్రభుత్వ కర్తవ్యం: ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డిప్రతినిధి జనం జులై14 (జనం సాక్షి )**
బాధితులకు చట్టపరంగా త్వరితగతిన న్యాయం అందించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ప్రజల నుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిశీలించి, చట్టం ప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు.
ఫిర్యాదుదారులు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు మరియు బలహీన వర్గాలకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధతో వ్యవహరిస్తూ, బాధితులకు వేగంగా న్యాయం అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు న్యాయం చేయడం, శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ రాజేష్ చంద్ర, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి ఫిర్యాదుపై సత్వర స్పందనతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

## నర్సింగరావుపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

జనం సాక్షి నిజాంసాగర్:నిజాంసాగర్ మండలం నర్సింగరావుపల్లి గ్రామానికి చెందిన మంగలి అంజయ్య (32), కూలీ, ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది.పోలీసుల వివరాల ప్రకారం, అంజయ్య పదేళ్ల క్రితం జీవనోపాధి కోసం తన భార్య లక్ష్మి, కుమార్తె పూజతో కలిసి కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌కు వెళ్లి అక్కడ ఓ హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఓటరు నమోదు పనుల నిమిత్తం స్వగ్రామమైన నర్సింగరావుపల్లికి వచ్చాడు.ఈ నెల 11న తన ఇంటి రేకుల షెడ్డు వద్ద ఉన్న ఇనుప పైపుకు నైలాన్ తాడుతో ఉరివేసుకున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో గ్రామానికి చెందిన మంగలి రమేష్ గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. అనంతరం గ్రామస్తుల సహాయంతో తాడును కోసి కిందకు దించి పరిశీలించగా అప్పటికే అంజయ్య మృతి చెందినట్లు గుర్తించారు.సంఘటన స్థలానికి చేరుకున్న అంజయ్య భార్య లక్ష్మి, తన భర్త మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడని, ఆయన మరణంపై తమకు ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జె. శివకుమార్ తెలిపారు.

## ఎస్ఐఆర్ సర్వేను వేగవంతం చేయాలి అడిషనల్ కలెక్టర్ విక్టర్



**పిట్లం జూలై 14 (జనంసాక్షి)**
పిట్లం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ (సర్) సర్వే పనులను అడిషనల్ కలెక్టర్ విక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే జరుగుతున్న తీరును నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న సర్వేను అధికారులు, సిబ్బంది సమన్వయంతో త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అర్హుల వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు. సర్వే ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలి. ఎక్కడైనా పనులు పెండింగ్లో ఉంటే వాటిని పూర్తి చేసి నివేదికలు అందించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్ కుమార్, సర్పంచ్ చంద్రశేఖర్, సెక్రటరీ బలరాం, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సంక్షేమంపై రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

కామారెడ్డి ప్రతినిధి జులై 14 (జనం సాక్షి)



హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమం మరియు ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి శ్రీ మహమ్మద్ అజారుద్దీన్ గారి× కార్యాలయంలో ఈరోజు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారు,కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారు మర్యాదపూర్వకంగా కలిసి మైనారిటీ సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా మరియు జుక్కల్ నియోజకవర్గంలోని మైనారిటీ ప్రజల సంక్షేమం, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.మంత్రి శ్రీ మహమ్మద్ అజారుద్దీన్ నాయకులు ప్రస్తావించిన అంశాలను సానుకూలంగా స్వీకరించి, ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో ఎన్ఆర్ఐ భుజంగారి భాస్కర్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు.ఈ సమావేశం సానుకూల వాతావరణంలో సాగి, కామారెడ్డి జిల్లా మరియు జుక్కల్ నియోజకవర్గ మైనారిటీ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలనే ఆకాంక్షను నాయకులు వ్యక్తం చేశారు.

## ఒడిశాకు చెందిన వ్యక్తిగా గుర్తింపు.. నెల రోజుల తర్వాత మిస్టరీకి తెర



**కరీంనగర్ రూరల్, జూలై 14, (జనంసాక్షి)** కరీంనగర్ రూరల్ మండలం ఇనుకుల గ్రామ శివారులో గత నెల గుర్తుతెలియని స్థితిలో ఉరివేసుకుని మృతి చెందిన వ్యక్తిని ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. జూన్ 16న ఇనుకుల గ్రామ శివారులోని మామిడి తోటలో సుమారు 50 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడి ఫోటో, వివరాలను తెలంగాణతో పాటు ఒడిశా రాష్ట్రంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయడంతో, బర్‌గఢ్ జిల్లా పైకిమాల్ తహసీల్ జార్జిగడ్ గ్రామానికి చెందిన ××చూడమణి బొర్హా (51)××గా అతని భార్య లలితా బొర్హా, కుమారుడు ఫోటో ఆధారంగా గుర్తించారు. అనంతరం వారు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఆధార్ కార్డు తదితర ఆధారాలు సమర్పించి మృతుడు తమ కుటుంబ సభ్యుడేనని ధృవీకరించారు. కొద్ది నెలల క్రితం ఇటుక బట్టీలో కూలీ పనికి కరీంనగర్ వచ్చాడని, మరణానికి నాలుగు రోజుల ముందు ఇంటికి వస్తానని ఫోన్ చేసిన తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని తెలిపారు. అతనికి మద్యపాన అలవాటు ఉండేదని, మానసిక పరిస్థితి కూడా సరిగా ఉండేది కాదని, అతని మరణానికి ఎవరూ బాధ్యులు కారని కుటుంబ సభ్యులు పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉండటంతో వెలికితీయడం సాధ్యం కాకపోవడంతో, కుటుంబ సభ్యులు పూడ్చిపెట్టిన స్థలంలోనే నివాళులర్పించి తిరిగి వెళ్లారు. ఈ కేసులో మృతుడిని గుర్తించడంలో సహకరించిన ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు: తహసిల్దార్ లత

**నిజాంసాగర్. జూలై 14జనం సాక్షి**
మహమ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి గ్రామ శివారులో ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ లత హెచ్చరించారు. సోమవారం సర్వే నంబర్ 70/1లో ఉన్న ప్రభుత్వ భూమిలో రెవెన్యూ శాఖ అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూమిని ఇటీవల అక్రమంగా కబ్జా చేస్తున్నారని గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో అధికారులు వెంటనే స్పందించి భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు. సంబంధిత వ్యక్తికి ప్రభుత్వ భూమిలో వరి నాటు వేయవద్దని ముందుగానే సమాచారం ఇచ్చినప్పటికీ ఆదేశాలను పట్టించుకోకుండా వరి నాటు వేయడంతో భూమిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ భూములపై ఎలాంటి అక్రమ ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేసిన ఆమె, ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును ఎవరైనా తొలగిస్తే సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు రెవెన్యూ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కైత సాగర్ పై దాడి



**భీంగల్ టౌన్, జులై 14(జనంసాక్షి)**
భీంగల్ పట్టణంలో సోమవారం రాత్రి సుమారు పది గంటల సమయంలో బిఆర్ఎస్ పార్టీ నేత కైత సాగర్ పై కొందరు వ్యక్తులు ముకుమ్మడిగా దాడి చేశారు. ఈ ఘటనలో సాగర్ తలకు గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది, ఇది గమనించిన స్థానికులు వెంటనే దగ్గరలోని హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం అతనికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దాడికి గల కారణాలు, ఎవరెవరు దాడిలో పాల్గొన్నారు అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**సిబ్బంది పనితీరును మెరుగుపరచుకోవాలి: డిఎంహెచ్ఓ వెంకట్**



**పెద్ద కొడప్గల్ జూలై 14 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డీఎం ఒ హెచ్ఓ డాక్టర్ వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేశారు. గర్భిణులు, చిన్నపిల్లలకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్షించారు. ఫీవర్ సర్వేతో పాటు ఎన్‌సీడీ స్క్రీనింగ్ చేసి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని, సిబ్బంది అందరూ తమ పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు ఉమాకాంత్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రామారెడ్డి శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి, జూలై 14( జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ కాలభైరవ స్వామి దేవాలయాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ప్రత్యేకంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి, గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని శ్రీ కాలభైరవ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేసే శక్తి, సంకల్పం ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, సబ్బాని హరికృష్ణ, డీసీసీ జనరల్ సెక్రటరీ జూలూరు సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, తాటి ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, చాట్ల వంశీ, పిడుగు సాయిబాబాతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు ప్రమాదానికి గురైన భీంగల్ మున్సిపల్ చైర్పర్సన్



**భీంగల్ టౌన్, జులై 14(జనం సాక్షి )**
భీంగల్ పట్టణ వ ు ు న్స ి ప ల్ చైర్పర్సన్ బొదిరె నాగమణి, బొదిరె స్వామి ఆర్మూర్ నుండి భీంగల్ వైపు వెళ్తుండగా వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. కారు ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి దగ్గరలోని శివసాయి హాస్పిటల్ కి వారిని తరలించారు. ప్రమాదం జరిగిన కారులో మున్సిపల్ చైర్పర్సన్ బొదిరె నాగమణి, బొదిరె స్వామి వారి కుమారుడు, కుమార్తె ఉన్నారు. అదృష్టవశాత్తు వారు ఈ పెను ప్రమాదం నుండి తప్పించుకొని స్వల్ప గాయలతో బయటపడినట్లు సమాచారం. జరిగిన ప్రమాద ఘటన పై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పెంచడానికి అవగాహన కల్పించాలి

**జూనియర్ కళాశాల భవనంలో మరమ్మతులు చేయించాలి :కలెక్టర్ చిత్రా మిశ్రా**

**జనంసాక్షి గంగాధర మండలం:**
మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పెంచడానికి సమీప గ్రామాల్లో డప్పు చాటింపు ద్వారా అవగాహన కల్పించి ప్రవేశాలను పెంచాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. గంగాధరకు ప్రభుత్వ నూతన డిగ్రీ కళాశాల మంజూరి కావడంతో ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనంలోనే డిగ్రీ విద్యార్థులకు తరగతులు బోధించనున్నారు. జిల్లా కలెక్టర్ జూనియర్ కళాశాలను సందర్శించి భవనంలో అవసరమైన ఏర్పాట్లు వారం రోజుల్లోగా చేయాలని సూచించారు మరమ్మత్తులు చేయించి డిగ్రీ విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ ల్యాబ్ తదితర సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పెరిగేలా చూడాలని అధ్యాపకులకు సూచించారు. డ్రాపౌట్స్ ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నాణ్యమైన విద్యకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి బోధన చేపట్టాలని సూచించారు. కళాశాల భవనంలోని గదులను పరిశీలించి భవనానికి ప్రహరీ అవసరమైన సౌకర్యాలతో నివేదిక రూపొందించాలని ఆదేశించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజిత, ఎంపిడిఓ దమ్మని రాము, ఎస్. ఆర్. ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికులకు భరోసా కల్పించడమే లక్ష్యం

**భరోసా యాత్రలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి**



**కామారెడ్డి ప్రతినిధి జూలై 14( జనం సాక్షి)**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి భరోసా యాత్రలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న ఈ యాత్రలో సింగరేణి కార్మికులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు, సంక్షేమం, ఉద్యోగ భద్రత, సంస్థ భవిష్యత్తుపై చర్చించారు. ఈ యాత్రలో పలువురు బీజేపీ ప్రజాప్రతినిధులు, పార్టీ రాష్ట్ర నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధికి కట్టుబడి ఉందని, కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. తాడిచర్ల?2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం ద్వారా సంస్థ భవిష్యత్తుకు మరింత భరోసా కల్పించిందని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సింగరేణి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. సింగరేణి ప్రాంతాల్లో కార్మికుల విశ్వాసాన్ని బలోపేతం చేయడం, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు చేపట్టడమే ఈ సింగరేణి భరోసా యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని పార్టీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని సింగరేణి కార్మికులకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.



## 49వ డివిజన్లోని ఓటర్లు తమ వివరాలు నమోదు చేసుకోండి..

### కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ పిలుపు

**కరీంనగర్ అర్బన్, జూలై 14 (జనంసాక్షి) :**

కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన 'ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ' కార్యక్రమంలో భాగంగా, 49వ డివిజన్ పరిధిలోని ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకోవాలని కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు, బి.ఎల్.ఓ ల ద్వారా కార్పొరేటర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేస్తున్నారు. ఈ ఫారమ్‌లను ఎలా పూర్తి చేయాలో కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ వివరించారు. భాగం 1) ఓటరు యొక్క ప్రస్తుత వివరాలు. భాగం 2) తల్లి లేదా తండ్రి వివరాలు. 3)ప్రస్తుత నివాస చిరునామా వివరాలు (ఫారమ్‌పై పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా అంటించాలి). నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల నమోదు ప్రక్రియ కోసం జూలై 14, 15, ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు. సనాతన ధర్మం ఆఫీస్, భాగ్యనగర్ రోడ్ నెం.6 లో సంప్రదించాలని, ఈ అవకాశాన్ని 49వ డివిజన్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఓలు గాయత్రి, తిరుమల, రేణుక, వెంకటరవి, అరుణ, తార, బి.ఎల్.ఓ-2లు గోధ, గోని రమేష్, ముదిగంటి ప్రవీణ్, నరోత్తం రెడ్డి, పాశం నరసింహారెడ్డి, బండారి శ్రీనివాస్, ఇతరులు పటేల్ శ్రీనివాస్ రెడ్డి, సదానందం పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుంది..

### ఎబివిపి రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్..

**జమ్మికుంట, జూలై 14 (జనంసాక్షి):**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎబివిపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గోస్కుల అజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌పై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు




ఎక్కిందని అన్నారు. ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజీలు సైతం మూతపడుతున్నాయని, పొట్టకూటి కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే భిక్ష కాదన్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీఛార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని, అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పాలిక నిరూప్ నగర సంయుక్త కార్యదర్శి అరీఫ్ , రాజు, ఆఫ్రిద్, నగర సోషల్ మీడియా కన్వీనర్ రోహిత్, మూవీస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి బ్రెయిన్ జిమ్ - అర్థమెటిక్ పోటీలో బంగారు పతకం

### ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి

**కరీంనగర్ అర్బన్, జూలై 14 (జనంసాక్షి) :**




విద్యార్థులకు పోటీతత్వాన్ని అలవర్చాలని, వివిధ పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజంలో ఉత్తమ స్థానాలను కైవసం చేసుకోవడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాఠశాల చెందినటువంటి విద్యార్థినికి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో బంగారు పతకం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు వివిధ అంశాల పట్ల విస్తృతమైన అవగాహన కల్పించడం ద్వారా వాటి పట్ల ఆసక్తి పెరుగుతుందని, పోటీలను పాల్గొనడానికి అర్హత సాధిస్తరని వారు చెప్పారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడంలో ఎస్ఐపి వారు సఫలీకృతులు అయినారని, ఎన్నో కార్యక్రమాల నిర్వహణ ద్వారా వారు నేటికి సమాజంలో ఇతరులకు ఆదర్శంగా ఉన్నారని వారు చెప్పారు. పాఠశాల చెందినటువంటి ఇ.అన్విత, 8వ తరగతి, బంగారు పతకం, ప్రశంసా పత్రం, ట్రోఫీ గెలుచుకున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన రూ.12 లక్షల విలువైన 31మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగించిన వన్ టౌన్ పోలీసులు:టౌన్ ఏసీపీ వెంకటస్వామి

**కరీంనగర్ బ్యూరో, జూలై 14 (జనంసాక్షి) :**

సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన సుమారు రూ.12 లక్షల విలువైన 31 మొబైల్ ఫోన్లను వాటి యజమానులకు మంగళవారం రోజు కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని టౌన్ ఏసిపి వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి పాల్గొని బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ వెంకటస్వామి మాట్లాడుతూ... మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకుంటే, ఫోన్లను గుర్తించి తిరిగి అప్పగించే అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. ఈ మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించడంలో కృషి చేసిన కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు, పోలీసు సిబ్బందిని టౌన్ ఏసీపీ అభినందించారు.






## సర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి..

### విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని అందించాలి...

### సందర్శనలో ఎంపీడీవో రామ్మోహన్ చారి,సర్పంచ్ గుల్ల రజిత రాజు

**చిగురుమామిడి జూలై 14(జనంసాక్షి):**

సర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువులో 100శాతం పూర్తి చేయాలని చిగురుమామిడి ఎంపీడీవో రామ్మోహన్ చారి, సర్పంచ్ గూళ్ల రజిత రాజులు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో మంగళవారం సర్ ఓటర్ సవరణ ప్రక్రియను సర్పంచ్ తో కలిసి ఎంపీడీఓ సందర్శించారు. బిఎల్ఓ లకు తగు సూచనలు సలహాలు ఇచ్చి అర్హులైన ఏ ఒక్కరు ఓటు పోకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి సెంటర్లలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రుచకరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించాలని, మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూళ్ళ రజిత రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్, వార్డు సభ్యుడు ఠాకూర్ రానా ప్రతాప్ సింగ్, తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ లను అరెస్టు చేసిన పోలీసులు

- పెండింగ్ బిల్లులను ఇవ్వకుండా మాజీసర్పంచ్ లను అరెస్టు చేయడం దారుణం..
- ప్రభుత్వం తీరుపై బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఫైర్



**చిగురుమామిడి జూలై 14(జనంసాక్షి):**

గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చేందుకు సిద్ధమవుతున్న మాజీసర్పంచులను చిగురుమామిడి పోలీసులు మంగళవారం ఉదయాన్నే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం దారుణమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఫైర్ అయ్యారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికి మూడు సంవత్సరాలు కావస్తున్న బిల్లులు చెల్లించకుండా మాజీసర్పంచులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మామిడి అంజయ్య మండిపడ్డారు. ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి గద్దెనెక్కాక పెండింగ్ బిల్లులను విడుదల చేయకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక మాజీ సర్పంచులు ఆగమవుతున్నారని అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని ఏ పక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని అంజయ్య హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జక్కుల రవీందర్, సన్నీల వెంకటేష్, నాగెల్లి వకుళ లక్ష్మారెడ్డి, గోలి బాపురెడ్డి, బెజ్జంకి లక్ష్మణ్, రామంచ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య కేంద్రం, హైస్కూల్‌ను సందర్శించిన సీపీఎం బృందం

## -పీహెచ్‌సీలో సిబ్బంది కొరత, మౌలిక వసతులపై ఆందోళన

## -కోతుల బెడద నివారణకు అటవీశాఖ చర్యలు తీసుకోవాలి- సిపిఎం

శంకరపట్నం జూలై 14 జనం సాక్షి
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), ప్రభుత్వ హైస్కూల్‌ను సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గీట్ల ముకుందరెడ్డి ఆధ్వర్యంలోని బృందం సందర్శించి అక్కడి మౌలిక సదుపాయాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించింది.
ఈ సందర్భంగా గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ కేశవపట్నం పీహెచ్‌సీకి ప్రతిరోజూ 100 నుంచి 140 మంది వరకు అవుట్‌పేషెంట్లు చికిత్స కోసం వస్తున్నప్పటికీ, ఇంత పెద్ద సంఖ్యలో రోగులకు సేవలందిస్తున్న ఆసుపత్రిలో ఇప్పటికీ ఫార్మసిస్ట్ లేకపోవడం ఆందోళనకరమన్నారు. అలాగే క్లీనర్ పోస్టు కూడా ఖాళీగా ఉండటంతో పరిశుభ్రత నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే ఫార్మసిస్ట్, క్లీనర్‌లను నియమించాలని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ఆఓడఉూ)ను కోరారు. ఇద్దరు మెడికల్ ఆఫీసర్ల పోస్టులు ఉన్నప్పటికీ, ఒకరు దీర్ఘకాలిక సెలవులో ఉండటంతో ఒక్క వైద్యుడే సేవలందిస్తున్నారని తెలిపారు. దీంతో మరో మెడికల్ ఆఫీసర్‌ను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. ఇటీవల వరకు ఒక్క నర్సింగ్ సిబ్బందితోనే ఆసుపత్రి నిర్వహించబడిందని, ప్రస్తుతం అదనంగా నర్సింగ్ సిబ్బందిని నియమించడం కొంత ఊరటనిచ్చే అంశమని అన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదు ఇన్‌పేషెంట్ పడకలు మాత్రమే ఉండటంతో రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని కనీసం పది పడకలకు పెంచాలని కోరారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉందని, ప్రతిరోజూ 7 నుంచి 10 వరకు కోతి కాటు కేసులు పీహెచ్‌సీకి వస్తున్నాయని తెలిపారు. ఈ సమస్యపై అటవీ శాఖ, జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుని ప్రజలను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ప్రభుత్వ హైస్కూల్‌ను సందర్శించిన సీపీఎం నాయకులు అక్కడి విద్యా వాతావరణం, మౌలిక సదుపాయాలను పరిశీలించి ఉపాధ్యాయులు, స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్య, వైద్య రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు. ఈ బృందంలో సీపీఎం శంకరపట్నం మండల కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, మండల కమిటీ సభ్యులు చక్రపాణి, యుగేందర్, తిరుపతి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.





# ఎస్ఐఆర్ ఫారాలను బీఎల్వోలకు అప్పగించాలి

### - కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి

**కమాన్ పూర్, జులై 14, (జనంసాక్షి) :**
ఓటర్లు తీసుకుపోయిన ఎస్ఐఆర్ ఫారాలను వెంటనే పూర్తి చేసి బీఎల్ఓలకు అప్పగించాలని కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి కోరారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ను ఆమె గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్)లో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఓటును పరిశీలించుకోవాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును భాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కాగా గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ ప్రతి నిత్యం ఎస్ఐఆర్ పై దృష్టి సారించి, పర్యవేక్షణ చేస్తున్నారు. వారి వెంట ఉప సర్పంచ్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఆర్టీసీలో 21 సమస్యల పరిష్కారానికి వినతి

## 15 రోజుల్లో స్పందించకపోతే ధర్నా

## స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్

**కరీంనగర్ టౌన్, జులై 14, ( జనం సాక్షి)**
టీజీఎస్ఆర్టీసీలో ప్రతి నెల రెండో మంగళవారం నిర్వహించే గ్రీవెన్స్ డే సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కరీంనగర్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రీజియన్ కార్యదర్శి వి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్టీసీ సిబ్బంది ఎదుర్కొంటున్న మొత్తం 21 సమస్యలపై రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరామని, లేనిపక్షంలో 15 రోజులలోగా స్పందన లేకపోతే రీజినల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ అధ్యక్షుడు రాపల్లి రాజయ్య, ఉపాధ్యక్షుడు పి. రవి, రీజియన్ సహాయ కార్యదర్శి కే. స్వామి, కరీంనగర్-2 డిపో కార్యదర్శి సంపత్, కరీంనగర్-1 డిపో అధ్యక్షుడు కె. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలలు బంద్

**పిట్లం జూలై 14(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ఇతర ప్రైవేట్ కళాశాలలో ఫీజు రియంబర్మెంట్స్ సందర్భంగా రాష్ట్ర పిలుపు మేరకు జూలై 14న పిట్లంలో ఏబీవీపీ నాయకులు బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మంచి రంజిత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్మెంట్స్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని అన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అరవింద్, నిఖిల్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.




### గురుకుల పాఠశాలను

# తనిఖీ చేసిన అధికారులు

## "మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి"

**పెద్ద కొడప్గల్ జూలై 14 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి బలరాం, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, శుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి, సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, పంచాయతీ కార్యదర్శి శివాజీ, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.





# ఎస్ఐఆర్ తోనే ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు నమోదు

## మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు

**ఎడపల్లి, జూలై 14 ( జనంసాక్షి ) :**
ఎస్ఐఆర్ ఫారాలను అందించి తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎడపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ నీలం కృష్ణ తన ఎస్ఐఆర్ ఫారాన్ని మండల తహసీల్దార్ దత్తాద్రికి అందించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఎస్ఐఆర్ ఫారాలను అందించి వంద శాతం నమోదు అయ్యేందుకు అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు సైతం కృషి చేస్తున్నారన్నారు. ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాలకు ఇన్చార్జిలను నియమించి ఎస్ఐఆర్ ను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తుది గడువు వరకు చూడకుండా వెంటనే తమ ఎస్ఐఆర్ ఫారాలను బిఎల్వో వరకు అందించాలని పులి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో జానకంపేట్ సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్, ఉప సర్పంచ్ నీలం కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ల విజయ్ కుమార్ గౌడ్, చేపూరు కిషోర్, మాజీ సర్పంచ్ అమానుల్లా షరీఫ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా పనిచేయాలి

**● సర్ ( ఎస్ ఐ ఆర్ )కార్యక్రమంపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాలి**

**● పోలింగ్ బూత్ ఏజెంట్లకు, సమావేశం నిర్వహించిన చల్మెడ**

**కథలాపూర్ జూలై 14 (జనం సాక్షి )**
కథలాపూర్ మండలంలోని గంభీర్పూర్, తాండ్రియాల్, కలికోట, ఇప్పపల్లి, అంబరిపేట, తూర్తి గ్రామాలలో గల పోలింగ్ బూత్ ఏజెంట్లకు సభ్యులకు మంగళవారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ చల్మెడ లక్ష్మీనరసింహారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని, ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండి అర్హులందరికీ ఓటు కల్పించేలా బూత్ లెవల్ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. సమావేశంలో మండల సీనియర్ నాయకులు, మండల సర్పంచులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వానిది నిర్లక్ష్య వైఖరి

## తపస్ ఉపాధ్యాయ సంఘం ధర్నాకు బీజేపీ సంపూర్ణ మద్దతు :డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్ బ్యూరో, జూలై 14 (జనంసాక్షి) :**
ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు ఆయన హాజరై, భారతీయ జనతా పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ తీరు పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే గురువులు తమ సమస్యల సాధన కోసం రోడ్డెక్కి ధర్నా చేయాల్సిన పరిస్థితి రావడం శోచనీయం అని, ఈ పరిస్థితి పై రాష్ట్ర ప్రభుత్వం ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన 6 పెండింగ్ డీఏ లు, పీఆర్సీ తదితర కీలక సమస్యల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి దృష్టి సారించడం లేదని, పాఠశాలల్లో కనీసం చాక్ పీసులు కూడా లేని దుస్థితి నెలకొంది, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత



ప్రభుత్వానిదే అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల, ఉద్యోగుల సమస్యలను పక్కనపెట్టి కేవలం అధికారం చలాయించడం, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడంపైనే పరమావధిగా పెట్టుకుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేశామా అని బాధపడే స్థాయికి పాలన దిగజారిందని, రోజుకో స్టేట్‌మెంట్, రోజుకో కొత్త కార్యక్రమం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తూ కాలయాపన చేస్తోంది. ప్రభుత్వం తక్షణమే ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలు మాని, ప్రజా, ఉద్యోగ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, ఉపాధ్యాయులు, ఇతర అన్ని వర్గాల సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని, సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కాలపరిమితిని విధించి, వెంటనే వాటిని అమలు చేయాలన్నారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయులు చేసే ఈ పోరాటానికి బీజేపీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు తిరుపతి రావు, ప్రభాకర్ రావు, తపస్ ఉపాధ్యాయ సంఘం పెద్దలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారు విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పంపిణీ

**మల్లాపూర్ జులై 14 (జనంసాక్షి)**
ప్రతి పేద విద్యార్థికి విద్య భారం కాకూడదు అనే లక్ష్యంతో 2014లో స్థాపించబడిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ గత 12 ఏళ్లుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం సేవలందిస్తోంది 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి మంగళవారంరోజు మల్లాపూర్ మండలంలోని మొగల్‌పేట్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు మరియు ఇతర విద్యా సామగ్రిని మొత్తం 25 విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మరియు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పురస్కారాల అందజేత

**మంథని, జులై 14, (జనంసాక్షి) :**
శ్రీ సీతారామ సేవా సదన్ కార్యాలయంలో విద్యార్థులకు పురస్కారాలు, గురువందన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మొత్తం రూ 80 వేల విలువగల ఉపకార వేతనాలు అందజేశారు. ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు రూ. లక్ష రూపాయలు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. సర్వేజన సుఖినోభవంతు అనే సేవ స్ఫూర్తితో విద్యార్థులకు విద్యలు ప్రోత్సాహం అందించడమే తమ సంస్థ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు నారాయణ గురుజీ, రాఘవేంద్రచార్య, సంస్థ అధ్యక్షులు కేవీఎల్ఎన్ హరిబాబు, సుబ్బారావు, మట్ట కాశం, అలిపిరి మహేష్, శ్రీ సీతారామ సేవ సదన్ కార్యదర్శి దుద్దిల్ల గణపతి, కోశాధికారి సాంబశివరావు, ఆర్థిక సలహాదారు హరి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాస్థాయి అథ్లెటిక్ లో శ్రీ విజయ సాయి విద్యార్థినికి రెండవ స్థానం

**బోధన్, జూలై 14 ( జనంసాక్షి ) :**
12 సంవత్సరాల లోపు బాల బాలికలకు అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లాస్థాయిలో 300 మీటర్ల పరుగు పందెంలో బోధన్ శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలకు చెందిన టి అనన్య రెండవ స్థానం సాధించింది. ఈ మేరకు అథ్లెటిక్ పందాలను జూలై 7న నాగారం స్టేడియం, నిజామాబాద్ లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరుగు పందెంలో శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న టి. అనన్య రెండవ స్థానాన్ని, ఆరవ తరగతి చదువుతున్న టి. మోక్ష మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కృషి, పట్టుదలతో విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎస్ .కృష్ణమోహన్ చిన్నారులను ఆశీర్వదిస్తూ, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో ఐఆర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సురక్షితమైన నీటిని అందించాలి

## మండల పంచాయతీ అధికారి అబ్దుల్ వాజీద్

**ముస్తాబాద్ జులై 14 (జనం సాక్షి )**
ముస్తాబాద్ మండల కేంద్రంలో తాగునీటి శుద్ధి కేంద్రాలను మండల పంచాయతీ అధికారి అబ్దుల్ వాజీద్ ఏఈ సతీష్ మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాటర్ ప్లాంట్ లో పనితీరు, నీటి శుద్ధి ప్రక్రియ, పరిశుభ్రత, ఫిల్టర్ల నిర్వహణ, నీటి నాణ్యత, సురక్షితమైన త్రాగునీరు అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు.ప్లాంట్ యంత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తే పరిశుభ్రత నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ప్లాంట్ నిర్వాహకులకు నోటీసుల ద్వారా సూచించారు. వర్షాకాలంలో నీరు కలుషితం అవుతుంది.దీని వల్ల అనేక రకమైన వ్యాధులు వస్తాయి, తీవ్రమైన కడుపునొప్పి, విరేచనాలు,విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రత పాటించి స్వచ్ఛమైన నీరు అందించాలని కోరుతూ ఆరోగ్యంగా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు, స్కావెంజర్లకు చీరల పంపిణీ



**హుజురాబాద్, జూలై 14 (జనం సాక్షి) :**
హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హుజరాబాద్ మండలంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు, స్కావెంజర్లకు చీరలను పంపిణీ చేసే కార్యక్రమం శస్త్ర హై స్కూల్ నందు ఏర్పాటు చేశారు. చీరలను ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ జిల్లా విద్యాధికారి ప్రశాంత్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా మధ్యాహ్న భోజన కార్మికులకు, స్కావెంజర్లకు చీరలను పంపిణీ చేశారు. హుజరాబాద్ మండలంలోని 29 ప్రాథమిక పాఠశాలలు, ఆరు ప్రాథమికోన్నత పాఠశాలలు, 13 ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నటువంటి 130 మంది మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు, స్కావెంజర్లకు చీరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ.. మధ్యాహ్నం వంట కార్మికులు పాఠశాల ప్రారంభము ముందే పాఠశాలకు వచ్చి వేడివేడి వంటకాలు వండి విద్యార్థులకు వడ్డించడం మీరు తల్లి లాంటి వారని, పరిశుభ్రమైన వాతావరణం లో వంటలు ఉండాలని, ప్రభుత్వం కూడా మీకు 5,6 తేదీలలో జీతాలు అందిస్తుందని తెలుపుతూ జగదీశ్వర్ నిర్వహించే కార్యక్రమాలలో అధికారికంగా ఇది రెండవ కార్యక్రమము అని, చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 2011 సంవత్సరంలో గంగిశెట్టి జగదీశ్వర్ తాను పనిచేస్తున్న జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ జమ్మికుంట నందు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు అందించడంతో మొదలుపెట్టిన సేవా కార్యక్రమాలు క్రమంగా పదో తరగతి విద్యార్థులకు గణితము సైన్స్ లలో మండల స్థాయి టాలెంట్ స్కూల్ నిర్వహించడం, మంచి మార్కులు సాధించిన వారికి మెరిట్ అవార్డ్స్ ఇవ్వడం పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం క్రమం తప్పకుండా చాలా మండలాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత విద్య సంవత్సరము 10,000 పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం విశేషం అని తెలిపారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ట్రస్టు ద్వారా చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు తాను గత కొన్ని సంవత్సరం నుండి చూస్తున్నానని, ఈ రోజుల్లో తల్లి పేరున సేవా కార్యక్రమాలు చేయడము వెలగట్టలేమని తెలిపారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ... తన తల్లి పేరున 2017 సంవత్సరంలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి సొంత డబ్బులతో సమాజంలోని పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలుపుతూ, ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు అనేక విద్యాపరమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ చిన్న మొత్తంలో నగదు, ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నానని,ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న వంట కార్మికులకు, స్కావెంజర్లకు చీరలను పంపిణీ చేయడం, ప్రతి సంవత్సరము వేసవిలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం, సమాజంలోనీ పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేయడం, చదువులో ముందుండి ఆర్థికంగా వెనుకబడిన వారికి పై చదువులు చదువుటకు విద్యాసామాగ్రి అందించడం, కడు పేదలైన వ్యాధిగ్రస్తులకు మెడిసిన్ కోసము ఆర్థిక సహాయం చేయడం, ఇంటి పెద్ద అనారోగ్యం కారణం చేత మంచానికే పరిమితమై పూట గడవలేని స్థితిలో ఉన్న కుటుంబాలకు 10,15,30 రోజులకు సరిపడా గాసము బియ్యం, పప్పు, నూనె,సబ్బులు ఇతర వంట సామాగ్రి అందించడం, అనాథాశ్రమము వృద్ధాశ్రమము, దివ్యాంగుల ఆశ్రమలలో చీరలు, దోతులు, టీషర్ట్స్, టవల్స్, బ్లాంకెట్స్, బెడ్ షీట్స్ మొదలవు వస్త్రములు పంపిణీ చేయడము, ఇలా నిరంతరము సమాజంలో పేదలకు అవసరాన్ని బట్టి సొంత డబ్బులతో నాకు వీలైనంత సహాయము నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శస్త్ర హై స్కూల్ ప్రిన్సిపాల్ సంగీత, కరస్పాండెంట్ వేణుమాధవ్, ప్రధానోపాధ్యాయురాలు శోభ, అనురాధ, శ్రీ భవాని, పాత్రికేయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, మండలంలోని అన్ని పాఠశాలల మధ్యాహ్న వంట కార్మికులు, స్కావెంజర్లు పాల్గొన్నారు.

## డా. పత్తిపాక మోహన్ కు "పెండెం" జాతీయ బాల సాహిత్య పురస్కారం

**సిరిసిల్ల టౌన్ జూలై 14 (జనంసాక్షి)**
సిరిసిల్లకు చెందిన కవి, రచయిత, బాల సాహితీవేత్త, తెలుగునాట బాల సాహిత్య వికాసం కోసం కార్యశాలలు నిర్వహిస్తున్న డా. పత్తిపాక మోహన్ కు 2026 సంవత్సరానికి గాను ప్రసిద్ధ తెలంగాణ బాల సాహితీవేత్త, తెలంగాణ జీవభాషలో బాలల సాహిత్యం సృజన చేసిన రచయిత 'పెండెం జగదీశ్వర్ స్మారక జాతీయ బాల సాహిత్య పురస్కారం ' 2026'ను పురస్కార కమిటి నల్లగొండలో ప్రకటించింది. చిరకాలంలోనే అనేక రచనలు చేసి తెలంగాణ బాల సాహిత్యాకాశంలో వేగుచుక్కగా వెలిగిన స్వర్గీయ పెండెం జగదీశ్వర్ నల్లగొండ జిల్లా రామన్నపేటలో పుట్టారు. బాలల కోసం కథలు, తెలంగాణ భాషలో కథలు, పొడుపు కథలు, జానపద కథలు వ్రాసి ప్రచురించారు. స్వయంగా కార్టునిస్టు, చిత్రకారుడైన పెండెం అనేక పత్రికలకు కార్టున్లను గీశారు. పెండెం జ్ఞాపకంగా ఆయన మిత్రులు, సాహితీవేత్తలు జాతీయ పురస్కారం నెలకొల్పి అందిస్తున్నారు. ఈ కోవలో 2026 సంవత్సరానికి గాను బాల సాహిత్య వికాసం, ప్రచారం, రచనతో పాటు కార్యశాలల నిర్వహణలో పత్తిపాక మోహన్ చేస్తున్న కృషికి గాను కమిటి ఈ పురస్కారంను ప్రకటించింది. 19 జులై, 2026 ఆదివారం ఉదయం 10 గంటలకు నల్లగొండలో జరిగే సభలో మోహన్‌కు ఈ




పురస్కారం ప్రదానం కింద నగదు, ప్రశంసా పత్రం అందించి సత్కరిస్తారని కమిటి పక్షాన ఆచార్య కృష్ణ కౌండిన్య తెలిపారు. మారసం వ్యవస్థాపకులు, కేంద్ర సాహిత్య అకాడమి బాల సాహిత్య పురస్కార గ్రహీత పత్తిపాక మోహన్‌కు అవార్డు రావడం పట్ల రాజన్న సిరిసిల్లజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఎలగొండ రవి, ప్రధాన కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్, మానేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు టి,వి,నారాయణ, గెంట్యాల భూమేష్, డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్, బూర దేవానందం,జిందం అశోక్, జి.శ్రీమతి, మడూరి అనిత, సౌమ్య, దూడంగణేష్, అంకారపు రవి, తదితరులు అభినందనలు తెలిపారు.

## నాణ్యమైన విద్య బోధన వాలానే ప్రభుత్వ పాఠశాలలో
# గణనీయంగా పెరిగిన విద్యార్థుల సంఖ్య..

**మల్లాపూర్, జులై14(జనంసాక్షి)**
మల్లాపూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరగడం పట్ల మండల విద్యాశాఖాధికారి కేతిరి దామోదర్ రెడ్డి హర్షం వ్యక్తం చేసింది.మండలంలోని ఎంపీయూపిఎస్ కుస్తాపూర్ పాఠశాలలో గ్రామ సర్పంచ్ రాజేశ్వర్ , ఉపసర్పంచ్ మహీపాల్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక ప్రవేశోత్సవ కార్యక్రమాల ఫలితంగా, గతంలో 22 మంది మాత్రమే ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 152 మందికి చేరుకుంది.అదేవిధంగా ఎంపీపీఎస్ రత్నాపూర్ పాఠశాలలో కూడా విద్యార్థుల నమోదు విశేషంగా పెరిగి, గతంలో 21 మంది ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 72 మందికి చేరుకుంది.ఈ రెండు పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపుదలకు విశేషంగా కృషి చేసిన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను



మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, గ్రామ ప్రజాప్రతినిధులు, పాఠశాల అభివృద్ధి కమిటీలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇదే విధమైన సహకారాన్ని అందిస్తే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు మరింత పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, అల్పాహారం, ఇతర సంక్షేమ సౌకర్యాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## మేము రక్తం అందిస్తున్నాం ఎక్కడ చల్లుతారో చల్లుకోండి
### బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య..

**సిరిసిల్ల టౌన్ జూలై 14 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నీళ్లు ఇవ్వలేక పొలాల్ని ఎండబెట్టిన చేతగాని దద్దమ్మలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎల్ ని నో ప్రభావంతోనే యావత్ తెలంగాణ వ్యాప్తంగా అత్యల్పంగా వర్షపాతం నమోదయిందని, దీనివల్ల రైతులకు దుక్కి దున్ని నాట్లు వేసుకునే క్రమంలో నీళ్లు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఆసియా ఖండంలోనే ఒక్క బహుళార్థక ప్రాజెక్టు అయిన కాళేశ్వరం జలాల్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించలేకపోతుందని అన్నారు, గోదావరి నదీ జలాలు రోజుకు లక్ష క్యూసెక్కులు సముద్రంలో కలుస్తున్నాయని, వాటిని ప్రాజెక్టుల్లో పంపులు ఆన్ చేసి నింపేఅవకాశం ఉందన్నారు. రేవంత్ రెడ్డి ఆంధ్రకు నీళ్లు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నీళ్లు ఇవ్వలేక పొలాల్ని ఎండబెట్టి కుట్రకు తెరలేపారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక తొలి ఇరిగేషన్ శాఖలో మంత్రిగా పనిచేసిన హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్ ల దిశా నిర్దేశంతో



కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి రైతుల పంట పొలాలకు నీళ్లు అందివ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి రైతులకు నీళ్లు ఇవ్వక పోతే ప్రశ్నించిన కేటీఆర్, కేసిఆర్ లను "మీ రక్తం పంట పొలాల మీద చల్లితే పంటలు పండుతాయని" రేవంత్ మాట్లాడిన మాటల్ని ఖండిస్తున్నామన్నారు. రక్తపిశాచిలా మాట్లాడుతున్న ఆయన మాటల్ని ఖండిస్తూ బి, ఆర్,ఎస్ నాయకులు చేసిన రక్తదానం ప్యాకెట్ను చూపిస్తూ "రక్తం అందిస్తున్నాం ఎక్కడ చల్లుతారో చల్లుకోండి" కానీ రైతాంగానికి కాళేశ్వరం నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి నీచమైన తప్పుడు భాష మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, చీటీ నర్సింగరావు, జిందం చక్రపాణి, గూడూరి ప్రవీణ్ ,గజబీంకార్ రాజన్న టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి మనిషికి ఓటు హక్కు ఎంతో కీలకమైంది
### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

**సిరిసిల్ల టౌన్ జూలై 14 (జనం సాక్షి)**
ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో 6, 7 వార్డులలో హెల్ప్ డెస్క్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ

తెలంగాణలో ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందించేందుకు, కొత్త పేర్ల నమోదు, తప్పుల సవరణ కోసం బూత్ లెవెల్ అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మనిషికి ఓటు హక్కు అనేది ఎంతో కీలకమైందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బూత్ లెవెల్ అధికారులకు ఈనెల 18 లోపు ప్రజలు సరైన సమాచారం అందించి, ఓటర్ జాబితాలో తమ వివరాలు తప్పులు లేకుండా సరిగ్గా ఉన్నాయో లేదో స్వయంగా సరిచూసుకోవాలని సూచించారు.సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ

ఓటర్లకు అవగాహన కల్పించేందుకు, నమోదు ప్రక్రియలో సహాయం చేయడానికి సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ బూత్ వద్ద 'హెల్ప్ డెస్క్' కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, సూపర్వైజర్స్ సబ్బని వేణు, బొప్ప దేవయ్య, కాంగ్రెస్ నాయకులు కంసాల మల్లేశం, అలువాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ షెడ్ నిర్మాణ పనులు అడ్డుకున్న ముచ్చర్ల గ్రామ ప్రజలు

○మా గ్రామంలోనికి నీరు రాకుండా అడ్డుకట్ట వేశారని ఆందోళన..
○షెడ్డు నిర్మాణ పనులు వెంటనే ఆపేయాలని గ్రామ ప్రజలు.

**గంభీరావుపేట జూలై 14(జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలోని అడవి ప్రాంతంలో ప్రధానమంత్రి కిసాన్ మదన్ యోజన పథకం నిధులతో వాటర్‌షెడ్ నిర్మాణ పనులు చేపడుతున్న సందర్భంగా, గ్రామానికి జీవనాధారమైన కట్టు కాలువను పూడ్చివేసి, కాలువకు అడ్డంగా మట్టి పోయడం వల్ల గ్రామ చెరువుకు నీటి ప్రవాహం నిలిచిపోయిందని గ్రామ సర్పంచ్, రైతులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ముచ్చట గ్రామం ఈ అడ్డుకట్ట ద్వారా చెరువులోకి నీళ్లు రాకుండా ఏడాదిగా మారి ప్రమాదం ఉందని, దీనివల్ల ముచ్చర్ల గ్రామానికి త్రాగునీటి సమస్యతో పాటు వ్యవసాయ రంగానికి మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేసినట్టు అవుతుందని గ్రామ సర్పంచ్‌కు, గ్రామ ప్రజలకు, వాటర్‌షెడ్ కమిటీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాలువకు అడ్డంగా నిర్మాణం చేపట్టడం వల్ల వర్షపు నీరు చెరువులోకి చేరడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఇష్టం వచ్చినట్టు తవ్వకాలు జరుపుతున్నారని, కాంట్రాక్టర్ల లబ్ధి కొరకే తవ్వకాలు చేపడుతున్నారని ఆరోపించారు.ఈ ఘటనపై



సంబంధిత అధికారులపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామానికి జీవనాధారమైన కట్టు కాలువను యథావిధిగా పునరుద్ధరించి చెరువులోకి నీరు చేరేలా తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్, రైతులు, గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



## కలెక్టర్ కోయ శ్రీహర్ష..

○నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదు..
○అటవీ-రెవెన్యూ సరిహద్దులు సంయుక్త సర్వేతో పరిష్కరించాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి వీలైనంత త్వరగా విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రామగుండం ప్రాంతంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఐటీఐ సమీపంలో కొనసాగుతున్న అటవీ?రెవెన్యూ కు సంబంధించిన సర్వేను పరిశీలించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్‌లో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల పనులను తనిఖీ చేసి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించేలా నిర్మాణ పనులు అత్యున్నత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్మాణంలో ఉపయోగించే సామగ్రి నుంచి పనుల అమలు వరకు ప్రతి అంశాన్ని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఐటీఐ సమీపంలో కొనసాగుతున్న అటవీ?రెవెన్యూ సరిహద్దు సర్వేను పరిశీలించిన కలెక్టర్, రెవెన్యూ మరియు అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించాలని ఆదేశించారు. సంబంధిత రికార్డుల ఆధారంగా పారదర్శకంగా సర్వే పూర్తిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో డీఈ (పంచాయతీరాజ్) నాయుడు, ఏఈ (పంచాయతీరాజ్) రాజ్‌కుమార్, పెద్దపల్లి అటవీ పరిధి అధికారి (ఎఫ్ఆర్ఓ) టి. సతీష్ కుమార్, బీట్ ఆఫీసర్ ప్రదీప్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ పెండింగ్ కరెంట్ బిల్లులు మాపి చేయాలి

**మండలంలోని సర్పంచ్ లు ఎంపీడీవోకు వినతిపత్రం**

**కథలాపూర్ జూలై 14 (జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని మండల సర్పంచ్లందరూ కలిసి ఎంపీడీవోకు గ్రామపంచాయతీలకు చెందిన పెండింగ్ కరెంట్ బిల్లులు ప్రభుత్వం మాపి చేయాలి లేదా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రంటూ ఇవ్వాలి అని గ్రామపంచాయతీ నిధుల నుండి మేము కట్టమని మండల సర్పంచులు అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని ఎంపీడీవో శంకర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గ్రామపంచాయతీ సెక్రెటరీలను ఇబ్బంది పెట్టవద్దని ఎంపీడీవోకు తెలియజేశారు. లేదా గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నిధులు రిలీజ్ చేసి వాటి నుండి చెల్లించాలని సర్పంచులు తెలియజేశారు.

# కరీంనగర్‌లో 18, 19న ఆల్ ఇండియా ఓపెన్ జూనియర్ చెస్ చాంపియన్షిప్



**కరీంనగర్ కల్చరల్, జూలై 14, (జనం సాక్షి)** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జీనియస్ చెస్ అకాడమి ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్న 4వ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చెస్ చాంపియన్షిప్?2026 వాల్ పోస్టర్‌ను జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెస్ మేధో వికాసానికి దోహదపడే అత్యుత్తమ క్రీడ అని, జాతీయ స్థాయి టోర్నమెంట్ల నిర్వహణతో స్థానిక క్రీడాకారులకు ప్రతిభ చాటుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. టోర్నమెంట్ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ, దేశంలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని, విజేతలకు మొత్తం రూ.1.25 లక్షల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

# సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలంటూ పొన్నం ఇంటి ముట్టడి: ఎస్ఎఫ్ఐ నేతల అరెస్ట్





**కరీంనగర్ టౌన్, జూలై 14, ( జనం సాక్షి)** సంక్షేమ హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసాన్ని ముట్టడించారు. అనంతరం పోలీసులు ఎస్ఎఫ్ఐ నాయకులను అదుపులోకి తీసుకుని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ సంక్షేమ రంగానికి న్యాయం చేయడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లు అనేక సమస్యలతో కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా సంక్షేమ హాస్టళ్లలో 5 స్టార్ హోటల్ తరహా భోజనం ఇప్పటికీ అమలు కాలేదని, కరీంనగర్ జిల్లాలో అనేక హాస్టళ్లు అద్దె భవనాల్లో కనీస వసతులు లేక కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అద్దె భవనాల్లో ఉన్న హాస్టళ్లకు శాశ్వత భవనాలు నిర్మించాలని, ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా విద్యార్థులకు అందించే మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, జిల్లా సహాయ కార్యదర్శి భోగేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, రోహిత్, నరేష్, గర్ల్స్ కన్వీనర్ మానసతో పాటు జాన్సన్, సిద్ధు, రాహుల్, రిషి, అభి, అర్జున్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# భూ అక్రమణ దారుల నుంచి పల్లగుట్టను కాపాడుకుందాం

## సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు



**ముస్తాబాద్ జూలై 14( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ నామాపూర్, గూడూర్, గ్రామ శివారులో పల్లగుట్ట ఉంది. గుట్టకు మట్టి తవ్వకాలు చేపడుతూ రోజురోజుకు ఆక్రమణకు గురి చేస్తున్నారు. ఈ ఆక్రమణదారులకు ప్రభుత్వము రెవెన్యూ ఫారెస్ట్ అధికారుల కుమ్ముక్కుతోనే జరుగుతున్నాయి ఆక్రమణదారులంతా బడా బాబులు అయినందున ప్రభుత్వము అండదండలు పుష్కలంగా ఉన్నాయి పేదలు ఒక్క గుంట భూమి లో గుడిసెలు వేసుకుంటే ఆక్రమ కేసులు పెట్టి జైల్లో బంధిస్తున్న దాఖలాలు ఉన్నాయి కానీ కోట్లాది రూపాయల విలువైన భూములు ఆక్రమణ గురవుతున్న రెవెన్యూ ప్రభుత్వ ఫారెస్ట్ అధికారులు చూచిచూడనట్టుగా వ్యవహరించడంలో మతలబ ఏమిటో తెలియాల్సి ఉన్నది ప్రభుత్వము ఈ భూములను పరిశీలించి ఆక్రమణదారులపై కేసులు పెట్టి జైల్లో పెెట్టాలి లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలోనే భూములు గుంజుకొని ప్రజలు స్వాధీనం చేసుకునే విధంగా పోరాటాలు కొనసాగుతాయిగుట్ట ఆక్రమణ గురవుతుండడంతో అటవీ జంతువులకు నిలువ నీడ లేకుండా పోతుంది. మన సహజ వనరులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు మనమంతా కలిసి, ఆక్రమణ దారుల నుంచి పల్లగుట్టను కాపాడుకుందాం. వనరులకు మనం రక్షణగా నిలుద్దాం, అటవీ జంతువులకు అండగా నిలుద్దాం ప్రభుత్వ భూములను కాపాడుదాం భవిష్యత్ తరాలకు ఉపయోగపడే సహజ వనరులను కాపాడుకుందాంపల్లగుట్టను కొల్లగొడుతున్న వారిపై అధికారులు చర్యలు చేపట్టాలి. పల్లగుట్ట హద్దులు నిర్ణయించి భూ ఆక్రమణ దారుల నిర్ణయించి రక్షించాలి, పల్లగుట్టను కాపాడుకోవడానికి ఉద్యమానికైనా సిద్ధపడతాం కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు అన వేణి బూదన్న , ఈరవేణి శంకర్, అనవేని రాజేందర్ పాల్గొన్నారు



# సహకార కేంద్ర బ్యాంకు ద్వారా ఆర్థిక భరోసా

**గంభీరావుపేట జూలై 14 (జనం సాక్షి);** గంభీరావుపేట మండల కేంద్రంలోని కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా గత రెండు నెల క్రితం అనారోగ్యంతో దాసరి దేవరాజు అనే రైతు చనిపోయాడు, వారి కుటుంబానికి నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు చేతుల మీదుగా 2 లక్షల రూపాయల సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సురభి ప్రవీణ్ రావ్, ఫీల్డ్ ఆఫీసర్ దుర్గం, సొసైటీ సీఈఓ సందుపట్ల రాజిరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, బ్యాంకు అధికారులు, గ్రామ పెద్దలు మరియు పలువురు పాల్గొన్నారు.

## ఇన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను

# వేగవంతం చేయాలి

### మండల రెవెన్యూ అధికారి జి. బాలయ్య

### గ్రామాల్లో పర్యటించి పనుల సమీక్ష

ఇందల్వాయి, జూలై 14, ( జనం సాక్షి ): ఇందల్వాయి మండల పరిధిలో ఇన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని మండల రెవెన్యూ అధికారి జి. బాలయ్య తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను, గ్రామ సర్పంచ్‌లను ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని తిర్మన్ పల్లి, గౌరారం, డొంకల్, కేకే తండా, ఇందల్వాయి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌లు, రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిజిటలైజేషన్ ఆలస్యం కావడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, భూ రికార్డులను వంద శాతం పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని అధికారులకు గట్టి ఆదేశాలు జారీ చేశారు.?ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ బొగ్గు బ్లాక్‌లను

# సింగరేణికే కేటాయించాలి

❍12వ వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి..

❍తాడిచర్ల బ్లాక్-2 ను సింగరేణికి కేటాయించినందుకు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కి నాయకుల కృతజ్ఞతలు..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణిలో "భరోసా యాత్ర" పేరుతో మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా ఓసిపి-5 కి విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రం లో తెలంగాణలో ఉన్న బొగ్గు గను లను వేలం పాట లేకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని,12వ వేజ్ బోర్డు ఒప్పంద ప్రక్రియను ప్రారంభించేందుకు తక్షణమే వేతన కమిటీని ఏర్పాటు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లతో సంబంధం లేకుండా గతంలో వలే 12వ వేజ్ బోర్డు వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణికి తాడిచర్ల బ్లాక్-2 ను కేటాయించి నందుకు కేంద్ర మంత్రి కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. వినతి పత్రం అందజేసి , కేంద్ర మంత్రి కి డిమాండ్ లను వెల్లడించిన వారిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శిమడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను లు ఉన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి నాయకులు మాదన మహేష్, బోగ సతీష్ బాబు, ఎస్. వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, మానాల శ్రీనివాస్, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

## మా రక్తం తీసుకో రైతులకు కాళేశ్వరం నీళ్లివ్వు

ముస్తాబాద్ జూలై 14 (జనంసాక్షి) రక్తం దహనం ఇచ్చేందుకు టీఆర్ఎస్ పార్టీ నిర్ల శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల తెలంగాణ భవన్లో రక్తదానం కార్యక్రమం లో పాల్గొన్న ముస్తాబాద్ మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, రాసమదుగు సంతోష్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా రక్తం తీసుకొని రక్తదానం తీర్చుకో కానీ కండ్ల ముందు పంటలు ఎండిపోయి కన్నీళ్లు పెడుతున్న రైతందానికి సాగు నీరు ఇచ్చి తక్షణమే ఆదుకోవాలని రైతుల పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మ రవీందర్ రెడ్డి, కోటగిరి ఎల్లయ్య, గూడూరు భరత్, కోడె శ్రీనివాస్ యాదవ్, శీలం స్వామి, ఎండి అన్వర్, మెరుగని మనోహర్, శీలం వెంకటేష్, పరిధి పేట వెంకటేష్ ,బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## రామగుండం సుందరీకరణకు

# మరో ముందడుగు..

### ఐలాండ్ నిర్మాణానికి స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

అంతర్గాం, జనంసాక్షి : రామగుండం నియోజకవర్గాన్ని మరింత అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ మంగళవారం రామగుండంలోని ఏ-పవర్ హౌస్ సర్కిల్ వద్ద ప్రతిపాదిత ఐలాండ్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులను పరిశీలిస్తూ, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రజలకు ఉపయోగపడే విధం గా ఐలాండ్‌ను ఆధునిక నమూనాలో అభివృద్ధి చేయాలని అధికారు లకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్..

గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి భరోసా యాత్రలో పాల్గొనేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాకు విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మంగళవారం ఆర్జీ-01 పరిధిలోని ఓసీపీ-05 వద్ద రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.



# ఖాళీగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

❍విధులకు హాజరుకాని మెడికల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలి

❍సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

ఇల్లందకుంట, జులై (జనంసాక్షి) ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ, విధులకు దుమ్మా కొడుతున్న మెడికల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీపీఎం ఇల్లందకుంట మండలం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించిన అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ సూపర్వైజర్, హెల్త్ ఎడ్యుకేటర్ ఫార్మసిస్ట్, అటెండర్, స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల ఆసుపత్రి నిర్వహణ, పరిశు భ్రత, మందుల పంపిణీ వంటి సేవలు ప్రభావిత మవుతున్నాయని అన్నారు.ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ విధులకు దుమ్మా కొడుతూ, ఆసుపత్రి పని నిమిత్తం పై అధికారుల వద్దకు వెళుతున్నట్లు ఆసుపత్రి వర్గాలకు చెబుతుండడం హాస్యాస్పదం. లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, డ్యూటీ కి దుమ్మా కొడుతున్న మెడికల్ ఆఫీసర్సొంత పనులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సమయం



కేటాయిస్తున్నారని ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయన్నారు. ఈ మెడికల్ ఆఫీసర్ కు పై అధికారుల అండదండలు కూడా పుష్కలంగా ఉన్నాయని స్థానికులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. దీంతో మెడికల్ ఆఫీసర్ లేని లోటును పల్లె దావకాన ఇన్చార్జి డాక్టర్ భర్తీ చేస్తున్నారన్నారు. మెడికల్ ఆఫీసర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను డిమాండ్ చేశారు. పేషంట్ల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్న నర్సులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూనియర్ అసిస్టెంట్ ఇతర సిబ్బంది మధ్యాహ్నం 12 గంటలైనా ఆసుపత్రికి రాలేదని సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మిల్కూరి వాసుదేవరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము, తిప్పర బోయిన శ్రీకాంత్, కొత్తూరు మల్లయ్య, రావుల రమేష్, నరేష్, సంపత్, పాల్గొన్నారు.

# భిక్కనూరులో జోరుగా సాగుతున్న అక్రమ మొరం తవ్వకాలు

- కళ్ళున్నా చూడలేని అధికారులు
- ఘటనా స్థలానికి అధికారులు వెళ్తే ఎవరూ లేరంటూ బుకాయింపులు
- రెవెన్యూ కార్యాలయం ఇచ్చిన పత్రికా ప్రకటనపై వ్యక్తమవుతున్న పలు అనుమానాలు
- పాలకవర్గం అండదండలతోనే సాగుతోందా? ఏది నిజం?

**భిక్కనూరు జూలై 14 (జనం సాక్షి):** గ్రామాల్లో అభివృద్ధి పనుల చాటున కొందరు అక్రమార్కులు యథేచ్ఛగా ప్రకృతి వనరులను దోచుకుంటున్నారు. భిక్కనూరు గ్రామంలో గత కొద్దిరోజులుగా అక్రమ మొరం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. చెరువులను కాపాడాల్సిన అధికారులు,స్థానిక పాలకవర్గం ఈవ్యవహారంలో మిన్నకుండిపోవడంపై స్థానికుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**చెరువుల్లో తవ్వకాలు.. అభివృద్ధి చాటున మాయాజాలం**

గ్రామంలోని స్థానిక గోరిమిటి కుంట చెరువును లక్ష్యంగా చేసుకుని భారీ యంత్రాలతో మొరం తవ్వకాలు జరుపుతున్నారు.రాత్రి పగలు తేడా లేకుండా వాహనాలు మొరాన్ని తరలిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.గ్రామ అభివృద్ధి పేరుచెప్పి,తెరవెనుక ప్రైవేట్ వ్యక్తులకు ఈమొరాన్నితరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**రెవెన్యూ సిబ్బంది పత్రికా ప్రకటన.. కళ్ళున్నా చూడలేని తనం!**

ఈఅక్రమ రవాణాపై స్థానిక ప్రజలు,సామాజిక కార్యకర్తలు అధికారులకు ఫిర్యాదు చేయగా, మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది డిప్యూటీ తాసిల్దార్ పి.వి శ్రీనివాస్,ఆర్.ఐ నజీముద్దీన్,జి.పి.ఓ రమేష్ సిబ్బందితో కలిసి"మొరం తవ్వకాలపై సమాచారం అందగానే తాము క్షేత్రస్థాయికి వెళ్లామని,అయితే తాము వెళ్లేసరికి అక్కడి నుండి వాహనాలు,తవ్వకాలు జరుపుతున్న వ్యక్తులు అందరూ వెళ్లిపోయారని,అక్కడ ఎవరూ లేరని" ఆప్రకటనలో పేర్కొన్నారు. అయితే,ఈఅధికారుల మాటలపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు మొరం తవ్వకాలు జరుపుతూ ఎదేచ్ఛగా మొరం తరలిస్తున్నా,అధికారుల కంటికి మాత్రం ఆవాహనాలు కనిపించకపోవడం వెనుక మర్మమేమిటని ప్రశ్నిస్తున్నారు. అధికారులు వస్తున్న సమాచారం ముందే అక్రమార్కులకు అందుతోందా? అందుకే వారు ముందే అక్కడి నుండి తప్పుకుంటున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కళ్ళముందే తవ్వకాలు జరుగుతున్నా చూస్తూ ఊరుకుంటున్నారే తప్ప, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి, అక్రమార్కులతో ఉన్న కుమ్మక్కుకు అద్దం పడుతోంది.

**పాలకవర్గంపైనే అనుమానాలు**

ఈఅక్రమ తవ్వకాల వ్యవహారం భిక్కనూరు స్థానిక పాలకవర్గానికి తెలిసే జరుగుతోందని గ్రామస్థులు బహిరంగంగానే అనుమానిస్తున్నారు. పాలకవర్గంలోని కొందరు ముఖ్యుల అండదండలు, ఒత్తిళ్లు ఉండటం వల్లే



అధికారులు సైతం ఈదోపిడీని అడ్డుకోలేకపోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

**ఎవరికీ అంగీకారం లేదు: మండల రెవెన్యూ అధికారి స్పష్టత**

ఈ విషయమై మండల రెవెన్యూ అధికారిని సునీత ను వివరణ కోరగా భిక్కనూరు పరిసర ప్రాంతాల్లో ఎవరికీ కూడా మొరం తవ్వకాలకు ఎలాంటి అధికారిక అంగీకారం అనుమతులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఎవరికీ హక్కులు లేవని ఒకవైపు ఉన్నతాధికారులు చెబుతుంటే.. మరోవైపు క్షేత్రస్థాయిలో యథేచ్ఛగా తవ్వకాలు ఎలా సాగుతున్నాయనేది ఇప్పుడు పెద్దప్రశ్నగా మారింది." ఎలాంటి హక్కులు లేనప్పుడు అధికారులు ఎందుకు గట్టి చర్యలు తీసుకోవడం లేదు? అసలు నిజంఏమిటి?" అని ప్రజలు నిలదీస్తున్నారు.

**ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా?**

అభివృద్ధి చాటున చెరువుల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. కేవలం"అక్కడికి వెళ్లేసరికి ఎవరూ లేరు"అనే నెపాలతో, ప్రకటనలతో సరిపెట్టకుండా, జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని భిక్కనూరులో జరుగుతున్న అక్రమ మొరం తవ్వకాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని,బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## ఎస్ఐఆర్ ఫారాలను బీఎల్వోలకు అప్పగించాలి

### - కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి

**కమాన్పూర్,జూలై 14(జనంసాక్షి) :** ఓటర్లు తీసుకుపోయిన ఎస్ఐఆర్ ఫారాలను వెంటనే పూర్తి చేసి బీఎల్ఓలకు అప్పగించాలని కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి కోరారు. కమాన్ పూర్ మండలం పెంచికల్పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ను గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్)లో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఓటును పరిశీలించుకోవాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును భాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కాగా గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ ప్రతి నిత్యం ఎస్ఐఆర్ పై దృష్టి సారించి, పర్యవేక్షణ చేస్తున్నారు.వారి వెంట ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్ పంచాయతీ సెక్రెటరీ ప్రవళిక,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళకు రక్షణ కల్పించి ఆశ్రమంలో చేర్పించిన- ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత

**పెద్దపల్లి,జూలై 14(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణ శివారులో ఇద్దరు మహిళలు మానసిక స్థితి సరిగా లేక సంచరిస్తూ, దారిన వెళ్లే వారిని భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు సమాచారం అందుకున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు చేపట్టారు.వైద్యుల సూచనల మేరకు, ఆమె భద్రత, సంరక్షణ మరియు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా, చౌటుప్పల్లోని అమ్మానాన్న ఆశ్రమంలో సురక్షితంగా చేర్పించారు.నిరాశ్రయులు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులు లేదా మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులు ఎవరైనా కనిపించినట్లయితే, వెంటనే జిల్లా సంక్షేమ శాఖకు సమాచారం అందించి వారికి అవసరమైన సేవలు అందించేందుకు సహకరించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ప్రజలను కోరారు.



## భూ రీ-సర్వే కార్యక్రమానికి ప్రజలు, రైతులు సహకరించాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జూలై 14(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం భూ రీ-సర్వే కార్యక్రమాన్ని దశలవారీగా అమలు చేస్తోందని ,భూ రీ-సర్వే కార్యక్రమానికి ప్రజలు, రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో తొలి విడతలో ధర్మారం మండలం పైడిచింతలపల్లి, పెద్దపల్లి మండలం నిమ్మన్పల్లి,సుల్తానాబాద్ మండలం రెబ్బల్దేవ్పల్లి, రామగిరి మండలం పన్నూర్, మంథని మండలం మల్లాపల్లి గ్రామాల్లో భూ రీ-సర్వే కార్యక్రమం ప్రారంభమై కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల్లో గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులు పూర్తవగా, గ్రామకంఠం సర్వే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.అలాగే జూలై 15 నుంచి అంతర్గాం మండలం సోమనపల్లి, ఎలిగేడు మండలం లోకపేట, పెద్దపల్లి మండలం రంగంపల్లి,పాలకుర్తి మండలం గూడిపల్లి, శ్రీరాంపూర్ మండలం మంగపేట,ఓదెల మండలం గూడెం,మంథని మండలం అంగులూరు,ముత్తారం (మంథని) మండలం శుక్రవారంపేట గ్రామాల్లో భూ రీ-సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామాల్లో జూలై 14న గ్రామసభలు నిర్వహించి ప్రజలకు కార్యక్రమంపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు.ప్రతి గ్రామంలో రీ-సర్వే చేపట్టే ముందు గ్రామసభ నిర్వహించి, భూ యజమానులకు కార్యక్రమం ఉద్దేశ్యం, విధివిధానాలను వివరించిన అనంతరమే సర్వే చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. సర్వే అండ్ బౌండరీస్ చట్టం--1923 నిబంధనల ప్రకారం రీ-సర్వే ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భూ రీ-సర్వే ద్వారా భూ హద్దుల ఖచ్చితమైన నిర్ధారణ, భూ రికార్డుల నవీకరణ, భూ వివాదాల నివారణకు దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వే సమయంలో భూ యజమానులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన పత్రాలతో అందుబాటులో ఉండాలని సూచించారు. భూ రీ-సర్వే కార్యక్రమం విజయవంతం కావడానికి సంబంధిత గ్రామాల ప్రజలు, రైతులు గ్రామసభలకు హాజరై అధికారులు,సర్వేయర్లు, లైసెన్స్డ్ సర్వేయర్లకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## చిన్న వాల్గోట్‌లో సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆట నిర్వహణ

**సిరికొండ, జూలై 14 (జనం సాక్షి):** సిరికొండ మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆట నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద ప్రారంభమై, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా సాగి, తిరిగి హనుమాన్ మందిరం వద్ద ముగిసింది.వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వరుణ దేవుడి అనుగ్రహం కోసం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంప్రదాయాన్ని పాటించారు. రోకలి కర్రకు కట్టిన కప్పతల్లిపై గ్రామ మహిళలు, పురుషులు బిందెలతో నీటిని పోస్తూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని వరుణ దేవుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దడివే గణేష్, సలీమ్ స్వామి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దడివే చిన్న గణేష్ క్యాషియర్ మోహన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ప్రవీణ్, నర్సయ్య,గంగాధర్ ముస్తఫా, రమణ, భూమా రెడ్డి, నవీన్ రెడ్డి, జనార్దన్, లింబాద్రి తదితరులతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, రైతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర

## - బండి రాజశేఖర్ ఏబీవీపీ జిల్లా కన్వినర్

**పెద్దపల్లి,జూలై 14(జనంసాక్షి) :**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎబివిపి పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలల బంద్ విజయవంతం.ఈ ఈ సందర్భంగా ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వినర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని,కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని,కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని,లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని,అన్ని కళాశాల ప్రాంగణాలు,విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్,నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్ నాయకులు గణేష్, దినేష్,రిషిక్, రోహిత్,జస్వంత్,మారుతి,ప్రణీత్,తదితరులు పాల్గొన్నారు.







# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని వేగంగా పెంచాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- 20 రోజుల్లో ప్రతి ఏఈఓ 15 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు కృషి చేయాలి**

**- తగ్గుతున్న భూగర్భ జలాల దృష్ట్యా రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు చైతన్యపరచాలి**

**- ఆయిల్ పామ్ సాగు, పంటల ప్రణాళికపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి,జూలై 14(జనంసాక్షి) :
జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని వేగంగా పెంచడంతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, పంటల ప్రణాళికపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాగు చేసిన ఆయిల్ పామ్ తోటలు ప్రస్తుతం దిగుబడులు ఇవ్వడం ప్రారంభించాయని, రైతులకు సకాలంలో చెల్లింపులు జరుగుతుండటంతో ఇతర రైతుల్లో కూడా ఈ పంటపై ఆసక్తి పెరుగుతోందన్నారు. గత 45 రోజుల్లోనే సుమారు 300 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాట్లు పూర్తయ్యాయని, రైతుల ఆసక్తి మరింత పెరిగిన నేపథ్యంలో చిన్నపాటి ప్రోత్సాహం కల్పిస్తే జిల్లాకు నిర్దేశించిన 1,100 ఎకరాల లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని తెలిపారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వచ్చే 20 రోజుల్లో కనీసం 15 ఎకరాలను ఆయిల్ పామ్ సాగుకు మార్చేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి క్లస్టర్లో ఈ నెలాఖరులోగా కనీసం 15 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాట్లు పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలోని 90 శాతం చెరువుల్లో 50 శాతం కన్నా తక్కువ నీటి నిల్వలు మాత్రమే ఉన్నాయని, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే పంటలు సాగు చేసేలా నిరంతరం చైతన్యం కల్పించాలని ఆదేశించారు.వ్యవసాయ విస్తరణ అధికారులు,విత్తన విక్రేతలు,ఆదర్శ రైతులు గ్రామస్థాయిలో రైతులకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు.ఈ సమావేశంలో తిరుమల ఆయిల్ కంపెనీ సీఈవో కళ్యాణ్,నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,ఉద్యానవన శాఖ అధికారి శ్యాం ప్రసాద్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# అమావాస్య సందర్భంగా వేణుగోపాల స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ

**సుల్తానాబాద్,జూలై 14(జనంసాక్షి) :**
శ్రీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రేమతో అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు పళ్ళ శరత్ తదితరులు మాట్లాడుతూ, ప్రతి అమావాస్య రోజున ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇప్పటికీ ఏడు సంవత్సరాల నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పళ్ళ శరత్ కుమార్, ప్రముఖ రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు నగునూరి అశోక్ కుమార్, మోరపల్లి తిరుపతిరెడ్డి,ఎడవల్లి జైపాల్ రెడ్డి,మాడూరి ప్రసాద్,శ్రీనివాస్ రెడ్డి,ఐతు రమేష్,పల్ల సురేష్తోపాటు పెద్ద ఎత్తున, భక్తులు పాల్గొన్నారు.





# కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

**పెద్దపల్లి,జూలై 14(జనంసాక్షి) :**
రామగుండం లోని ఓ.సి.పి – 5 లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి కార్మికుల భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

# మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంతో సుల్తానాబాద్ కు మహర్దశ

## - సుల్తానాబాద్ మినీ ట్యాంకు బండ్ నిర్మాణ పనులు ప్రారంభం

## - పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కౌన్సిలర్లు



సుల్తానాబాద్,జూలై 14(జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సుల్తానాబాద్ పెద్ద చెరువు ను మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు దాదాపు 8 కోట్ల నిధులు మంజూరు చేయించారు. అట్టహాసంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించుకొని, ఎట్టకేలకు నిర్మాణ పనులు ప్రారంభించారు. సుల్తానాబాద్ కే,తలమానికం అయినా పెద్ద గూడ కూరచెరువు, విశాలమైన వైశాల్యం కలిగి ఉంది. ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దితే సుల్తానాబాద్ ప్రజలకు,పర్యాటక కేంద్రంగా ఏర్పాటు కావడమే కాకుండా, ఉల్లాసంగా సాయంత్రం సేద తీర్చుకొని, కొంత ఉపశమనం పొందే అవకాశం ఉంటుందని దూర దృష్టితో ఆలోచించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు క్షేత్రస్థాయిలో అధికారులతో చర్చలు జరిపి, సుల్తానాబాద్ పై తనకున్నటువంటి ప్రేమ మమకారాన్ని చాటుకున్నారు. దీంతో సుల్తానాబాద్ మున్సిపల్ ప్రజలే కాకుండా వివిధ మండలాల ప్రజలు కూడా నిత్యం సుల్తానాబాద్ కు రాకపోకలు సాగిస్తుంటారు. వారు కూడా సేద తీర్చుకునే అవకాశం ఉంటుంది. గత కొన్ని సంవత్సరాల సుల్తానాబాద్ ప్రజల చిరకాల వాంఛ మినీ ట్యాంక్ బండ్తో నెరవేరునట్లు అయింది. దీంతో సుల్తానాబాద్ మున్సిపల్ అన్ని వర్గాల ప్రజలు హర్షత్ రేఖలు వ్యక్తం చేస్తున్నారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ప్రారంభించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్ గా దాసు మంజుల రవీందర్ మంగళవారం పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్కు పలు సూచనలు చేశారు.నాణ్యత నియమాలు పాటించాలని సూచించారు. ఊర పెద్ద చెరువుకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను తొలగించి చెరువు కట్టను వెడల్పు చేయనున్నారు. దీంతో హనుమాన్లపల్లి మీదుగా నారాయణపూర్ కొదురుపాక తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలకు సులభతరం అవుతుంది. అంతేకాకుండా మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయడమే కాకుండా బోటింగ్ తదితర సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తేనున్నారు.కాగా సుల్తానాబాద్ పెద్ద ఊర చెరువు వైశాల్యం దాదాపు 300 చిల్లర ఎకరాలు ఉండగా గత కొన్ని సంవత్సరాల నుండి కబ్జాకు గురైంది. కబ్జాకు గురైన భూములను సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని హద్దులు ఏర్పాటు చేయాలని,కబ్జా నుండి చెరువు శిఖం భూములను కాపాడాలని పలువురు ప్రజలు మేధావులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు.

